RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

MAHI NEWS

www.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

epaper: https://epaper.mahinewsindia.com

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 247, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- మంగళవారం -16 - డిసెంబర్ - 2025

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

# వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ

★ రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనే సంతకాలు చేకరణ

★ ప్రత్యేక బాక్సుల్లో భద్రపరిచి తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయానికి తరలింపు

★ రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్‌కు నివేదించి.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలన్నదే వైఎస్ జగన్ అభిమతం.




అమరావతి: చంద్రబాబు సర్కార్ తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.. ప్రజా పోరాటంగా మారిన తీరు యావత్ దేశాన్నే ఆశ్చర్యపరుస్తోంది. వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యమాన్ని "ప్రజా గళం"గా మిగతా..2లో

## 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని చరిత్రాత్మక పర్యటన!

➤ మూడు దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ

➤ విమానాశ్రయంలో ప్రధానికి స్వయంగా స్వాగతం పలికిన జోర్డాన్ ప్రధాని

➤ ఇరు దేశాల దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన

➤ ఉగ్రవాద నిర్మూలన, వాణిజ్య సహకారంపై కీలక చర్చలు



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల విదేశీ పర్యటనను సోమవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలి మజిలీగా జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ మిగతా..2లో



## విపశ్యనపై వ్యాఖ్యలు.. కేజ్రీవాల్, సీఎం రేఖా గుప్తా మధ్య మాటల యుద్ధం

▶▶ విపశ్యనపై ఢిల్లీ సీఎం వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయాలు వేడెక్కాయి. ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విపశ్యన ధ్యానంపై ఢిల్లీ సీఎం రేఖా గుప్తా చేసిన వ్యంగ్యాస్త్రాలు వివాదానికి మిగతా..2లో


## చైనా పార్టులు వద్దు..

**రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం**

★ భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం

★ కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ

★ జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం



ఢిల్లీ: భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు మిగతా..2లో



## ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

➤ రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి

➤ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్

➤ ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ

➤ లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. మిగతా..2లో



## "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

మంత్రి నారా లోకేశ్ పోస్టుతో సర్వత్రా ఆసక్తి

మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర సోషల్ మీడియా పోస్ట్

ఈ నెలలో వైజాగ్‌కు ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారంటూ వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. "వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన మిగతా..2లో

## మళ్లీ దూసుకుపోతున్న బంగారం ధరలు... 10 గ్రాములు ఎంతంటే...!

హైదరాబాద్‌లో రూ.1.37 లక్షలు దాటిన తులం బంగారం



22 క్యారెట్ల బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరిక

కిలో వెండి ధర రూ.1.96 లక్షలు దాటింది



## శబరిమలకు పోటెత్తిన భక్తులు..

➤ 25 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

➤ ఈ మండల యాత్రా సీజన్‌లో 25 లక్షలు దాటిన శబరిమల యాత్రికుల సంఖ్య

అమరావతిం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుత మండల యాత్రా సీజన్‌లో స్వామివారిని దర్శించుకున్న యాత్రికుల సంఖ్య ఇప్పటికే 25 లక్షలు దాటింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని అధికారులు తెలిపారు. రద్దీ పెరిగినప్పటికీ, పటిష్ఠమైన ఏర్పాట్ల కారణంగా దర్శనాలు సజావుగా సాగుతున్నాయని శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్, ఏడీజీపీ ఎస్. శ్రీజిత్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గతేడాది ఈ సమయానికి

మిగతా..2లో

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి

రంగంలోకి గులాబీ బాస్.. గేరు మార్చనున్న కారు

● ప్రజా ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది

● కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి

● నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా చేస్తోంది

● తెలంగాణకు సాగునీటి విషయంలో బీజేపీ కూడా అన్యాయం చేస్తుంది



హైదరాబాద్: ప్రజా ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. ప్రత్యక్షంగా గులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నెల 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ భేటీ కానుంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సంయుక్త సమావేశం జరగనుంది. నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా చేస్తోందని బీఆర్ఎస్ మండిపడుతోంది. తెలంగాణకు సాగునీటి విషయంలో బీజేపీ కూడా అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. ఏపీ ప్రభుత్వం జలదోపిడీకి బీజేపీ సహకరిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఎదుర్కొంటామని బీజేపీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలని కేసీఆర్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఈ నెల 19న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ భేటీలో బీఆర్ఎస్ శాసనసభా పక్షంతోపాటు మిగతా..2లో



## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత


● జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు

● గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత

● కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా మిగతా..2లో

## హిమాలయాల్లో 60 ఏళ్లుగా అమెరికా అణుపరికరం... ఇప్పటికీ వీడని మిస్టరీ!



చైనాపై గూఢచర్యానికి నందాదేవిపై అణు పరికరం ఏర్పాటుకు యత్నం

భారీ మంచు తుపాను కారణంగా మిషన్‌ను మధ్యలోనే నిలిపివేసిన వైనం

## అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు: కేటీఆర్



రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ హర్షం

రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

గ్యారెంటీల అమలులో వైఫల్యమే కాంగ్రెస్ ఓటమికి కారణమన్న కేటీఆర్

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని '%వీవత్% స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

# శబరిమలకు పోటెత్తిన భక్తులు..

మొదటి పేజి తరువాయి

గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య 25 లక్షలు దాటిందని ఆయన తెలిపారు. యాత్ర ప్రారంభమైన తొలి రోజుల్లో అధిక రద్దీ కనిపించినా, సకాలంలో తీసుకున్న చర్యలతో పరిస్థితిని అదుపులోకి తెచ్చామన్నారు. వర్చువల్ క్యూ పాసులలో కేటాయించిన తేదీల్లో కాకుండా వేరే రోజుల్లో భక్తులు రావడమే ప్రాథమికంగా రద్దీకి కారణమని ఆయన స్పష్టం చేశారు. కేటాయించిన తేదీల్లోనే వస్తే అందరికీ సౌకర్యవంతంగా దర్శనం లభిస్తుందని సూచించారు. ఈ సీజన్‌లో వారాంతాల్లో కంటే పనిదినాల్లోనే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని శ్రీజిత్ పేర్కొన్నారు. ఈ నెల చివరి నాటికి రద్దీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. పెరగనున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అందరికీ సులభంగా దర్శనం కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కాగా, ఈ నెల 27న జరిగే మండల పూజతో దాదాపు రెండు నెలల పాటు సాగే వార్షిక యాత్రలో మొదటి దశ ముగియనుంది.

# "వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు"...

మొదటి పేజి తరువాయి

సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.

# విపశ్యనపై వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ సీఎం రేఖా గుప్తా చేసిన వ్యంగ్యాస్త్రాలు వివాదానికి దారితీశాయి. తనను విమర్శించడానికి బుద్ధుడు బోధించిన పవిత్రమైన విపశ్యన ధ్యానాన్ని ఎగతాళి చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని కేజ్రీవాల్ హితవు పలికారు. గతవారం జరిగిన ఓ కార్యక్రమంలో రేఖా గుప్తా మాట్లాడుతూ.. "మేము ఢిల్లీలోనే ఉంటూ కాలుష్య సమస్యకు పరిష్కారాలు వెతుకుతున్నాం. ఆరు నెలలకోసారి ఢిల్లీని గాలికి వదిలేసి, దగ్గు తగ్గించుకోవడానికి విపశ్యనకు పారిపోయే వాళ్లలాంటి వాళ్లం కాదు" అని కేజ్రీవాల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "మీకు నాపై రాజకీయ శత్రుత్వం ఉండొచ్చు. కానీ, గౌతమ బుద్ధుడు బోధించిన పవిత్రమైన విపశ్యన ధ్యానాన్ని ఈ విధంగా అవహేళన చేయడం మీకు తగదు" అని పేర్కొన్నారు. విపశ్యనకు వెళ్లడం పారిపోవడం కాదని, అది అదృష్టవంతులకు మాత్రమే లభించే గొప్ప అవకాశమని, ప్రశాంతతను ఇస్తుందని ఆయన అన్నారు. మరోవైపు ఢిల్లీలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరి, ఏక్యూఐ 461గా నమోదైనట్టు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ.. పంజాబ్, హర్యానాలలో పంట వ్యర్థాలను తగలబెట్టడం ఆగిపోయినా కాలుష్యం తగ్గలేదని, ముఖ్యమంత్రికి ఏక్యూఐని ఎలా పలకాలో కూడా తెలియదని విమర్శించారు. అయితే, బీజేపీ నేతలు దీనిని ఖండించారు. ఉత్తర భారతదేశంలో ఏర్పడిన వాతావరణ మార్పుల (వెస్టర్న్ డిస్టర్బెన్స్) వల్లే గాలి కదలికలు ఆగిపోయి కాలుష్యం పెరిగిందని, దీనికి స్థానిక కారణాలు లేవని ఢిల్లీ బీజేపీ ప్రతినిధి ప్రవీణ్ శంకర్ కపూర్ వివరణ ఇచ్చారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ

# 'ఇది కదా ప్రజా ఉద్యమం అంటే..!'

మొదటి పేజి తరువాయి

వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యమాన్ని "ప్రజా గళం"గా అభివర్ణించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. అందుకు కారణం.. విద్యార్థులు, యువత, మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొనడమే!.. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాలని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పించారు. అదే సమయంలో వైద్య విద్య అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నమూ చేశారు. తాను అధికారంలో ఉండగానే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారు కూడా. అయితే.. చంద్రబాబు ప్రభుత్వం ఆ క్రెడిట్‌ను నాశనం చేయాలని బలంగా నిర్ణయించింది. స్వతహాగానే పెత్తందారుల సీఎం అయిన చంద్రబాబు.. పీపీపీ పేరిట లక్షల కోట్ల విలువైన ఆ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్‌పరం చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ఉద్దేశపూర్వకంగానే నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఆ వ్యతిరేకతను చూపించైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలని వైఎస్ జగన్ భావించారు. ఒక పోరాటం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇందులో భాగంగానే.. కోటి సంతకాల సేకరణ ఉద్యమం "రచ్చబండ" కార్యక్రమం నుంచి మొదలై.. నియోజకవర్గాలు నుంచి ఇవాళ జిల్లా కేంద్రాలు దాటింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనే సంతకాలు సేకరించి.. వాటిని ప్రత్యేక బాక్సుల్లో భద్రపరిచి తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయానికి తరలించింది. వీటిని రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్‌కు నివేదించి.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అడ్డుకోవాలన్నదే వైఎస్ జగన్ అభిమతం.

### రచ్చబండతో షురూ ..

అక్టోబర్‌లో వైఎస్సార్‌సీపీ "రచ్చబండ" పేరుతో ప్రజల మధ్యకు వెళ్లి సంతకాల సేకరణ ప్రారంభించింది. చంద్రబాబు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. విద్యార్థులు, యువత, మేధావులు, వైద్య వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

### తుపాను ఆపలేకపోయింది!

లక్ష్యం కోటి సంతకాలు. ఆ సమయంలోనే తుపాను, వర్షాలు వచ్చాయి. దీంతో ఈ కార్యక్రమం ఫ్లాప్ అవుతుందని కూటమి సర్కార్ సంతోషించింది. కానీ, ప్రభుత్వ వ్యతిరేక ప్రజాభిప్రాయం సేకరణ ఏ దశలోనూ ఆగిపోలేదు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జనం సంతకాలు చేస్తూనే వచ్చారు. ఆపై ఈ ప్రజా ఉద్యమం నవంబర్‌కొచ్చేసరికి నియోజకవర్గాల స్థాయికి చేరింది. ప్రతి నియోజకవర్గంలోనూ సంతకాల సేకరణ ఉధృతంగా సాగింది. అటుపై సంతకాల బాక్సులు సేకరించి.. నియోజకవర్గాల నుంచి ర్యాలీగా జిల్లా కేంద్రాలకు తరలించారు. ఆ ర్యాలీలకు అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడాన్ని నిరసించాలి అంటూ ఆ ర్యాలీల్లో నినాదాలు చేశారు. డిసెంబర్ మొదటి వారం కల్లా అన్ని నియోజకవర్గాల నుంచి ఆ బాక్సులను భద్రంగా జిల్లా కేంద్రాల్లోని పార్టీ ఆఫీసులకు తరలించారు. అక్కడి నుంచి ఇవాళ ర్యాలీగా తాడేపల్లికి తరలించారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఈ ఉద్యమం.. తమ ఆరోగ్యం, విద్యా హక్కుల పరిరక్షణ కోసమని జనం అర్థం చేసుకున్నారు. అందుకే ఇవాళ్టి(సోమవారం) ర్యాలీలో పార్టీ శ్రేణులకు పోటీగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం వల్లే ఇది ఒక విశాలమైన ఇప్పుడు ప్రజా ఉద్యమంగా నిలిచి దేశం దృష్టిని ఆకర్షించగలిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలకు దిగాలి

మొదటి పేజి తరువాయి

ఈ భేటీలో బీఆర్ఎస్ శాసనసభా పక్షంతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గం పాల్గొంటుంది. తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు నిర్మించే ప్రజా ఉద్యమంపై విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చించాలని పార్టీ నిర్ణయించింది. నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మౌనం వహించకుండా ప్రత్యక్ష పోరాటానికి దిగాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఉద్యమ నిర్మాణానికి అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో కీలక నిర్ణయాలు ఉంటాయని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

## చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో

# స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

మొదటి పేజి తరువాయి

శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ది ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.

## 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని

# చరిత్రాత్మక పర్యటన!

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా జోర్డాన్ తర్వాత ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. భారత్-జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని ఒకరు జోర్డాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇబ్న్ అల్ హుస్సేన్‌తో సమావేశమై ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే, ప్రధాని జాఫర్ హసన్, యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లాతోనూ భేటీ కానున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడిని జోర్డాన్ రాజు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో తిరస్కరించాలని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా, ద్వైపాక్షిక వాణిజ్యం 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ముఖ్యంగా, భారతదేశానికి అవసరమైన ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల సరఫరాలో జోర్డాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. జోర్డాన్‌లో సుమారు 17,500 మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇటీవల అమ్మాన్-ముంబై మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కావడం ఇరు దేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసింది.

# హిమాలయాల్లో 60 ఏళ్లుగా అమెరికా అణుపరికరం...

ఢిల్లీ: ప్రచ్ఛన్న యుద్ధం తారాస్థాయిలో ఉన్న సమయంలో 1965లో, చైనా అణుబాంబు పరీక్షలు నిర్వహిస్తున్న సమయమది. వారి క్షిపణి ప్రయోగాలపై గూఢచర్యం చేసేందుకు అమెరికా సీఐఏ, భారత ప్రభుత్వంతో కలిసి ఒక అత్యంత రహస్య మిషన్‌కు శ్రీకారం చుట్టింది. హిమాలయాల్లోని నందాదేవి శిఖరంపై అణు ఇంధనంతో పనిచేసే ఒక యాంటెనాని అమర్చడమే ఆ మిషన్ లక్ష్యం. అయితే, ఆ మిషన్ ఘోరంగా విఫలమై, గంగానదికి ఇప్పటికీ ముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర పరికరాన్ని అక్కడే వదిలేయాల్సి వచ్చింది. అమెరికన్, భారత పర్వతారోహకులతో కూడిన బృందం 13 కిలోల బరువున్న ప్లుటోనియం జనరేటర్ , యాంటెనా, కేబుల్లతో నందాదేవి శిఖరాన్ని అధిరోహించడం ప్రారంభించింది. శిఖరానికి అత్యంత సమీపంలోకి చేరుకున్న సమయంలో, అకస్మాత్తుగా భయంకరమైన మంచు తుపాను వారిని చుట్టుముట్టింది. కింది బేస్ క్యాంప్ నుంచి మిషన్‌కు నాయకత్వం వహిస్తున్న కెప్టెన్ ఎం.ఎస్. కోహ్లి, వారి ప్రాణాలకు ముప్పు ఉందని గ్రహించి, వెంటనే వెనక్కి తిరిగి రావాలని ఆదేశించారు. "పరికరాన్ని భద్రంగా అక్కడే దాచిపెట్టి, ప్రాణాలతో తిరిగి రండి" అని రేడియోలో సందేశం పంపారు. ఆ బృందం తమ ప్రాణాలను కాపాడుకునేందుకు అణు పరికరాన్ని అక్కడే ఒక మంచు శిలపై వదిలేసి కిందకు దిగివచ్చింది. నాగసాకిపై వేసిన బాంబులోని ప్లుటోనియంలో దాదాపు మూడో వంతు ఆ పరికరంలో ఉంది. ఆ తర్వాత అది ఎప్పటికీ కనపడలేదు. మరుసటి ఏడాది వెళ్లి వెతికినా, భారీ హిమపాతం కారణంగా ఆ పరికరంతో పాటు అది ఉన్న మంచు శిల మొత్తం కొట్టుకుపోయింది. ఈ రహస్య మిషన్ 1978లో ఒక పత్రికా కథనం ద్వారా బయటపడే వరకు ప్రపంచానికి తెలియదు. ఈ వార్తతో భారత్‌లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. గంగానది జలాలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అప్పటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్, భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ రహస్యంగా చర్చించి ఈ వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. ఈ మిషన్‌లో పాల్గొన్న అమెరికన్ పర్వతారోహకుడు జిమ్ మెకార్తీ, ఇప్పటికీ ఆ తప్పును గుర్తుచేసుకుని ఆగ్రహంతో ఊగిపోతారు. "గంగానదికి జన్మనిచ్చే హిమానీనదం వద్ద ప్లుటోనియం వదిలేయడం క్షమించరాని నేరం. గంగపై ఎంతమంది ఆధారపడి ఉన్నారో తెలుసా?" అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యే మరణించిన కెప్టెన్ కోహ్లి కూడా, "సీఐఏ ప్రణాళిక, వారి చర్యలు అన్నీ మూర్ఖమైనవి. అదంతా నా జీవితంలో ఒక చేదు అధ్యాయం" అని గతంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..

# నేడు ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శ్రీకారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ' పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## మళ్లీ దూసుకుపోతున్న బంగారం ధరలు...

# 10 గ్రాములు ఎంతంటే...!

డిల్లీ: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సోమవారం నాటికి రూ.1,37,430కి చేరి సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,25,850 వద్ద నిలిచింది. బంగారం బాటలోనే వెండి ధర కూడా పరుగులు పెట్టింది. కిలో వెండి ధర రూ.1,96,948కి ఎగబాకింది. దేశీయంగా ధరలు పెరగడానికి అంతర్జాతీయ మార్కెట్‌లోని పరిణామాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,340 డాలర్లకు చేరగా, ఔన్సు వెండి 63 డాలర్ల పైన ట్రేడ్ అవుతోంది. అమెరికా డాలర్ బలహీనపడటం, ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు వంటి అంశాలు విలువైన లోహాల ధరలను ప్రభావితం చేస్తున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. వీటికి తోడు ప్రపంచవ్యాప్తంగా వివిధ కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడులు పెరగడం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# పోలీసు శాఖలో రూ.1000 కోట్ల ప్రాజెక్టులు సిద్ధం

అమరావతి: ఏపీలో మోడల్ పోలీస్టేషన్ల నిర్మాణం గత ఐదేళ్లలో పూర్తిగా నిలిచిపోయిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. 2019కి ముందు తమ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మోడల్ పోలీస్టేషన్లనే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తనను అరెస్టు చేసి అలాంటి ఒక స్టేషన్‌లోనే కూర్చోబెట్టారని ఆమె గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ మోడల్ పోలీస్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కళ్యాణం శివ శ్రీనివాస్ (కేకే) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే రూ.509 కోట్లతో పలు భవన నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. త్వరలోనే రూ.179 కోట్లతో కొత్త నిర్మాణాలు, రూ.412 కోట్లతో గ్రేహౌండ్స్ భవనాల నిర్మాణం ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేతిలో సుమారు రూ.1000 కోట్ల విలువైన ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వివరించారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కార్యాలయాలు లేవని, వాటి నిర్మాణాలపై దృష్టి సారిస్తామన్నారు. కొత్త ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఎండీ రవిప్రకాశ్ నాయకత్వంలో ఈ ప్రాజెక్టులన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగలేదని విమర్శించారు. హోంమంత్రి, ఉన్నతాధికారుల సహకారంతో రెండేళ్లలోపు నిర్దేశిత పనులన్నీ పూర్తి చేసి, సంస్థకు మరింత మంచి పేరు తీసుకొస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కార్పొరేషన్ ఎండీ రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగారెడ్డి జిల్లా చేగూరులోని ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, దాజీ ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై చంద్రబాబు దాజీతో సమాలోచనలు జరిపారు. కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ చేపడుతున్న కార్యక్రమాల గురించి దాజీ సీఎంకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణం, సుస్థిర వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణ వంటి అంశాలపై జరుగుతున్న కృషిని ఆయన చంద్రబాబుకు తెలిపారు. శాంతి వనంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో 1400 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరామచంద్ర మిషన్ ఈ శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌గా ఇది గుర్తింపు పొందింది. 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడి హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా 'కౌశలం' పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

# అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు

హైదరాబాద్: రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ... ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారని, ఇందుకు కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వైఫల్యాలే ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని ఉద్ఘాటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయాలు సాధించిందని, కానీ నేడు కాంగ్రెస్ కనీసం సగం పంచాయతీలను కూడా గెలవలేకపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇది అధికార పార్టీపై పల్లెల్లో పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని వివరించారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే పరిస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అభయహస్తం కాదని, అదొక రిక్త హస్తమని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రేవంత్ అసమర్థ పాలనలో అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను విడిపించే పోరాటంలో తమకు అండగా నిలుస్తున్న ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పార్టీ బంగారు బాటలు వేస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును

# సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

ఢిల్లీ: జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఆయన ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్ కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

మేయర్‌తో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల భేటీ

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి కార్పొరేటర్లు మేయర్‌తో భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఆమెతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ, డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామని అన్నారు. హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

# ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు: ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడు: "ఇది తమిళనాడు. ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తాం" అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొని ఓడిస్తామని వ్యాఖ్యానించారు. బీజేపీ వరుసగా మూడవసారి జాతీయస్థాయిలో అధికారంలోకి వచ్చిన తర్వాత మితవాద శక్తులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ శక్తులు ప్రజలను మోసం చేయడానికి తియ్యని అబద్ధాలు చెబుతున్నాయని విమర్శించారు. అలాంటి వారితో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ ఎప్పటికీ తమిళనాడులో గెలవదని స్టాలిన్ అన్నారు. అందుకే అమిత్ షా చిరాకు పడుతున్నారని పేర్కొన్నారు. తమిళ భాషను, ప్రజలను రక్షించడంతో పాటు భారతదేశ వైవిధ్య, సమాఖ్య విలువలను కాపాడటం కూడా డీఎంకే బాధ్యత అని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా సైద్ధాంతిక యుద్ధం చేస్తున్న ఏకైక ప్రాంతీయ పార్టీ డీఎంకే మాత్రమే అన్నారు. గెలవడానికి ఇది బీహార్ కాదని, తమిళనాడు అని వ్యాఖ్యానించారు.

# కోట్లు ఖర్చుపెట్టి ఫొటోలా?... మెస్సీ పర్యటన తీరు బాధించింది

ఢిల్లీ: ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనపై ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా తన అసంతృప్తిని, ఆవేదనను వ్యక్తం చేశాడు. ఇటీవల మెస్సీ పర్యటన జరిగిన తీరు తనను తీవ్రంగా బాధించిందని, ఎంతో అసౌకర్యంగా అనిపించిందని బింద్రా సోషల్ మీడియాలో పేర్కొన్నాడు. మెస్సీ పర్యటన సందర్భంగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టింది కేవలం ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయనతో ఫొటోలు దిగేందుకేనా? అని బింద్రా ప్రశ్నించాడు. ఈ డబ్బులో కొంత భాగాన్ని దేశంలో క్రీడల మౌలిక సదుపాయాల కల్పనకు, అట్టడుగు స్థాయి నుంచి యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి వెచ్చించి ఉంటే ఎంతో బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డాడు. "మనం నిజంగా క్రీడా సంస్కృతిని నిర్మిస్తున్నామా? లేక కేవలం విదేశీ దిగ్గజాలను దూరం నుంచి ఆరాధిస్తున్నామా?" అని ప్రశ్నించాడు. అయితే, తన విమర్శ మెస్సీకి ఎంతమాత్రం వ్యతిరేకం కాదని బింద్రా స్పష్టం చేశాడు. ఒక అథ్లెట్‌గా మెస్సీ పట్టుదల, వినయం, గొప్పదనాన్ని తాను ఎంతగానో గౌరవిస్తానని తెలిపాడు. తన ఆవేదన అంతా మన దేశంలో క్రీడల పట్ల ఉన్న దృక్పథం గురించేనని పేర్కొన్నాడు. మెస్సీ పర్యటన ప్రారంభంలోనే గందరగోళం నెలకొనడం, అభిమానులు అతడిని సరిగ్గా చూడలేకపోవడం వంటి సంఘటనలు వివాదానికి దారితీశాయి. ఆ తర్వాత హైదరాబాద్, ముంబైలలో కార్యక్రమాలు సజావుగా సాగినా, ప్రముఖులు మెస్సీతో ఫొటోలు దిగేందుకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం కనిపించింది. ఈ నేపథ్యంలోనే అభినవ్ బింద్రా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# అమరజీవి పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించిన పి వి కిషోర్ రెడ్డి







కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ డిసెంబర్ 15: ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు,అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కర్నూలు తరపున పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు, జి. నరసింహులు, శాస్త్రీయ అధికారి, జోనల్ కార్యాలయం కర్నూలు మరియు సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నాము.డిసెంబర్ 15,1952 న ఆయన మరణం, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు దారితీసిన చారిత్రక పరిణామాలకు నాంది పలికిందన్నారు.ఈ సందర్భంగా,తెలుగు ప్రజలంతా ఆయన త్యాగాన్ని స్మరించుకోవాలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి,తెలుగు భాషా ప్రయోజనాలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోర్డు అధికారులు,సిబ్బంది 2 నిమిషాలు మౌనం పాటించారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ డిసెంబర్ 15: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు.సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్



కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 23 ఫిర్యాదులు రాగా,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సూపరింటెండెంట్ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## షికారి మహిళలు ఆర్థికంగా మెరుగుపరడానికి


# స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం

## భూమి పూజ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ డిసెంబర్ 15: డాన్ బోస్కో సంస్థ ఆధ్వర్యంలో శికారి మహిళలకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ ట్రైనింగ్) అందించేందుకు పసుపుల గ్రామంలో డాన్ బోస్కో శికారి ప్రాజెక్ట్ భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ శికారి మహిళలు ఆర్థికంగా మెరుగుపడడానికి ఇలాంటి స్కిల్ ట్రైనింగ్‌కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం అని తెలియజేశారు.డాన్ బోస్కో సంస్థ చేపడుతున్న ఈ శికారి ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు వివిధ





నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తామని తెలియజేశారు. కావున శికారి ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పిల్లల కు ట్యూషన్ చెప్పాలన్న ఉద్దేశ్యం కూడా చాలా మంచి పరిణామం అన్నారు.కావున శికారి ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాన్ బోస్కో సంస్థ డైరెక్టర్ సంజయ్,సంస్థ ప్రతినిధులు, పసుపుల పంచాయతీ సెక్రటరీ హేమంత్ కుమార్,విఆర్ఓ మద్దిలేటి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, శికారి మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలి





విజయనగరం జిల్లా,మహి న్యూస్, డిసెంబర్ 15: పనికి ఆహార పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధించాలి. పని దినాలను 200 రోజులకు పెంచాలని విజయనగరం జిల్లా బీసీ, ఎస్సి, ఎస్టి,మైనార్టీ కులాల ఐక్యవేదిక నాయకులు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో రైతుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు చోడి ఆదినారాయణ, లాయర్ కరీం మాట్లాడుతూ దేశానికి



పల్లెలే పట్టుకొమ్మలని , రైతులే దేశానికి వెన్నెముకని అన్నారు. అలాంటి రైతు నేడు పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు తట్టుకోలేక విలపిస్తున్నాడని అన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ ఖర్చులు, ఎరువులు ఖర్చులు, భరించలేక తనకున్న ఎకరా, రెండు ఎకరాల పొలంను వదిలేయడమో లేక రియల్ ఎస్టేట్ కు అమ్మి వలస కూలీలుగా మిగిలిపోవడమో జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పనికి ఆహార పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానిస్తే ,చిన్న సన్నకారు రైతుల వ్యవసాయ ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి ,జిల్లాలో ఆహార కొరత తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని వంద రోజులు మాత్రమే అమలు చేస్తున్నారని దానిని 200 రోజులకు పెంచి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ అనుసంధాన కార్యక్రమం వలన ఆహార ఉత్పత్తులు పెరగడమే కాకుండా గ్రామాల్లో నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలియజేశారు . అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన 20 కోట్ల ఉద్యోగాలు కల్పన సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రోంగలి రామారావు, ఇప్పిలి వెంకట రామారావు, దిమిలి పైడిరాజు, టీవీ దుర్గారావు, పి షణ్ముఖరావు, పి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ఆలమూరు పండితుడికి సత్కారం



రావులపాలెం, మహి న్యూస్, డిసెంబర్ 15.: రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో " భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా సమితి వారి " ఆధ్వర్యంలో సత్య సాయి బాబా శతజయంతోత్సవాల్లో భాగంగా ఊబలంక సత్యసాయి మందిరము నందు ఆలమూరు వాస్తవ్యులు శైవాగమపండితులు ఉపన్యాస వాచస్పతి



ప్రతిష్టాచార్య టి టి డి వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరిపండు ఆచార్యత్వంలో మరియు వాడపల్లి దేవస్థానం శివాలయం అర్చకులు బ్రహ్మశ్రీ దొంతుకుర్తి కుమార్,బ్రహ్మత్వం లో మరియు వాడపల్లి వెంకటేశ్వర దేవస్థానం అర్చకులలో ఒకరైన శ్రీమాన్ సాయి కృష్ణ సహచర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శివ పార్వతి కళ్యాణం కళ్యాణానంతరం ఆచార్యులైన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరి పండు, సత్యసాయి సేవా సమితి.చిరు సత్కారం చేసి వేద ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంలో సూరి పండు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా, ఆశీస్సులతో సత్యసాయి సేవా సమితి.సేవలని కీర్తించి కొనియాడారు..మన సంస్కృతిని మన ధర్మాన్ని మనం కాపాడే ప్రయత్నం చేస్తూ మన భావితరాల వారికి తెలియజేయాల్సిన ధర్మం మన వంతు మనం చేయాలి అని ఆగమపండితులు సూరి పండు తెలియజేశారు..

## నేటి నుండే కోదండ రామాలయంలో ధనుర్మాస వేడుకలు

వైరా : శ్రీ వైరా కోదండ రామస్వామి దేవాలయంలో ఈరోజు నుండి వచ్చేనెల 14వ తారీకు వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఆలయ అర్చకులు శ్రీ ఆరుట్ల సతీష్ కుమార్ చార్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు నిత్య కార్యక్రమాలు ఉదయం ప్రాతఃఖాల ఆరాధన ఉదయం 5:30 నిమిషాలకు తిరుప్పావై సేవలు ఉదయం ఆరు గంటల నుండి తిరుప్పావై పాసుర విన్నపం ప్రవచనములు ఉదయం 9:30 గంటలకు శ్రీ గోదా రంగనాదుల మూర్తులకు విశేషాలు 30వ తారీకు మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి రోజున మూడు గంటలకు స్వామివారికి అభిషేకం మహోత్సవము ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శన 108 దివ్య మంగళహారతులు 11 వ తారీకు ఆదివారం 10 గంటలకు కూడారై ఉత్సవములు అష్టోత్తర శతనామాలు 108 గంగాళములతో క్షీరాన్న నివేదన తులసి పూజ 14 వ తారీకు బుధవారం పదిన్నర గంటలకు శ్రీ గోదారంగా నాధుల కళ్యాణ మహోత్సవం జరుగుతాయని తెలిపారు ప్రతిరోజు 9 గంటలకు గోదాదేవి కుంకుమార్చనలు వికాస తరంగిణి శ్రీ శివ సాయి భక్త బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ఉంటాయని తెలిపారు ఈరోజుమంగళవారం 16వ తారీకు మధ్యాహ్నం 12 గంటల యాభై నిమిషాలకు ధనుర్మాస వ్రతం ప్రారంభమవుతుందని తెలిపారు కావున భక్తులందరూ ఈ విశేష కార్యక్రమాల్లో పాల్గొని గోత్రనామార్చనతో పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు అదే విధంగా వైరా మండలంలోని అన్ని కోదండ రామాలయాల్లో ధనుర్మాస వేడుకలు జరగనున్నాయి ఈ వేడుకల్లో భాగంగా ప్రతి దేవాలయంలో ప్రాతకాలర్చన విష్ణు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు ప్రతిరోజు తిరుప్పావై చదవనున్నారు

# గౌడ మహిళా సంఘ అధ్యక్షురాలిగా సుధారాణి, యువత అధ్యక్షుడిగా హరిబాబుల ప్రమాణస్వీకారం

గుడివాడ, డిసెంబర్ 15: గుడివాడ గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా రాజులపాటి వీరబాబు, ప్రధాన కార్యదర్శి శొంఠి అయ్యప్ప మరియు వారి కార్యవర్గం ప్రమాణస్వీకార, గుడివాడ గౌడ్ యూత్ అధ్యక్షుడిగా మరీదు హరిబాబు, ప్రధాన కార్యదర్శి శొంఠి అనీల్ కుమార్ మరియు వారి కార్యవర్గం, గుడివాడ గౌడ్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ప యార్లగడ్డ సుధారాణి కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. గుడివాడ గౌడ సంఘం నూతన అధ్యక్షులు రాజులపాటి వీరబాబు అధ్యక్షతన రాష్ట్ర గౌడ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య , బొర్రా చలమయ్య ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యార్లగడ్డ గోవర్ధనరావు, శొంఠి ఆంజనేయులు . , గౌడ సంఘీయులు, గౌడ్ యూత్, గౌడ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఈ నెల 17 వ తేదీన మూడవ విడత పోలింగ్

## సమన్వయము తో నిర్వహించండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్.





వికారాబాద్ 15 డిసెంబర్ : మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే.. మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగిమండలం కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో.చేయాల్సిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి మండల స్పెషల్ అధికారులు, ఎం పి డి ఓ లు,తహసీల్దార్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పి ఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహరం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బంది ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయం...లో ఫార్మాట్ లకు తగ్గట్టు గా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతి లో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఆర్ ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల్లో గెలిచిన టిడిపి ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు అభినందన కార్యక్రమం

## తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం అభినందనలు

వైరా: వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులను ఉపసర్పంచ్లుగా ఎన్నికైన వారికి అభినంద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుతో గెలుపొందిన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచుల ను ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు కీలార్ సురేందర్ మాట్లాడుతూ వైరా మండలంలోని గ్రామాల వారీగా స్టేజి పినపాక గ్రామంలోని గుండపుడి రణదీపు ఉపసర్పంచ్ మరియు







వార్డు సభ్యులు తుమ్మల దివ్య పుణ్యపురం భర్త రాఘవయ్య ఉపసర్పంచి వార్డు సభ్యులు కే అప్పారావు వాకధాని వెంకట నరసయ్య లింగన్నపేట బాణాల మధుసూదన్చారి వార్డు సభ్యులు గరికపాడు మాగంటి వెంకటస్వామి వార్డు సభ్యులు ముసలమడుగు కొరివి రాంబాబు ఉపసర్పంచి పాలడుగు సుజాత ఉపసర్పంచి ఖానాపురం బొడ్డు హరి గన్నవరం ఒక వార్డు వార్డులోని తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాధించారని 12 మంది నాలుగు ఉప సర్పంచ్ల పదవులు పొందిన వారికి ఆ గ్రామ శాఖల అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు మరియు ఎన్నికల్లో పొత్తుల కుదిరించుకున్న అన్ని పార్టీల మండల శాఖలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వైరా మండల కార్యదర్శి అధ్యక్షులు నర్సిరెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసినారు ఈ సందర్భంగా నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే సుత్తితో ఎన్నికల్లో పోరాడి పార్టీ ఉనికిని కాపాడి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని గెలిచినవారు గెలిపించిన వారికి మరి ఎన్నికల్లో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో వైరా మాజీ సొసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్ రావు వైరా మండల కార్యదర్శి గాలి రామకృష్ణ ఉపాధ్యక్షులు రుద్రాక్షల ఉదయ్ పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు బొల్లెపల్లి శ్రీనివాసరావు మరియు గుండ్ల నాగేశ్వరావు పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరి వెంకటేశ్వరావు సేవా కాంతారావు మాదినేని రామారావు పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు రైతు సంఘం నాయకులు అమర్నేని వేణుగోపాలరావు కొత్త పార్టీ రమేష్ అంజి రావు కోట దాసు సూర్యదేవర వెంకటకృష్ణ ఈడ గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు కార్యక్రమంలోనికి హాజరైనారు తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు కార్యదర్శి తోటకూర పార్వతి కొండపునేని లింగమ్మ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేటి యువతరం భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ సామర్థ్యంపై నమ్మకంతో ముందుకు సాగాలి

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో.... మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించిన 24 ప్రముఖ సంస్థలు, పరిశ్రమలు**

**ముందు ఉద్యోగానికి ప్రాధాన్యతనిస్తూ...తరువాత లక్ష్యాల వైపు పయనించాలి**

**అనుభవంతో కూడిన,నైపుణ్యం ఉంటే.... మంచి స్థాయిలో ఉంటారు: ఎమ్మెల్యే రాము**

**కెరీర్ ప్రారంభంలో వచ్చే సమస్యలను ఎదుర్కొంటే.... కచ్చితంగా ప్రగతి సాధిస్తారు..**





గుడివాడ, డిసెంబర్ 15 : నేటి యువతరం భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ వెనకడుగు వేయకుండా, సామర్థ్యంపై నమ్మకంతో



ముందుకు సాగాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.నేటి ఆధునిక యుగంలో ఐటీ పరిశ్రమ కంటే అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగాయని ఆయన చెప్పారు.వెనిగండ్ల ఫౌండేషన్, రెడ్ సన్ ఫౌండేషన్ మరియు ఉపాధి శాఖల ఆధ్వర్యంలో గుడివాడ పట్టణం శ్రీరాంపురంలోని స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళాలో పాల్గొన్న అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... నేడు గుడివాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో అనేక ప్రముఖ సంస్థలు పాల్గొనడం మంచి విషయం అన్నారు. నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఐటీ పరిశ్రమ కంటే అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. నేడు జాబ్ మేళాలో పాల్గొన్న యువత ముందు ఉద్యోగం సాధించడంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం చూడకుండా ముందు వచ్చిన ఉద్యోగంలో చేరడం వల్ల వచ్చే అనుభవం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనుభవం నైపుణ్యం ఉన్నవారు తప్పకుండా భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉంటారని ఎమ్మెల్యే రాము యువతకు ఉపదేశించారు. ముఖ్యంగా కెరీర్ ప్రారంభంలో అనేక సమస్యలు వస్తాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటే కచ్చితంగా ప్రగతి సాధిస్తారన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివిన చదువుకు సార్ధకత సాధించుకుంటూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ సన్ ఫౌండేషన్ సభ్యులు గద్దం భాను, సురేష్, ఐటీ ట్రైనర్స్ ఆశాజ్యోతి, ఆర్.మహాలక్ష్మి, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు, ఉపాధి శాఖ కార్యాలయం ప్రతినిధులు,టాటా కన్సల్టెన్సీ,హీరో,ఐటీసీ,యమహా, నిట్,ఫ్యూచర్ సొల్యూషన్, తదితర 24 సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com తెలుగు దినపత్రిక


## సంపాదకీయం

# 'తాత్కాలిక సంధి' కాలం!

## (విశ్లేషణ)

ఎట్టకేలకు అమెరికా–చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది.వాణిజ్య కీచులాట లకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరో పిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు. దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపుణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ 'తాత్కాలిక సంధి' సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!




కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

మరింత విస్తరణ దిశగా

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

తాజా నివేదిక అంచనాలు

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్–2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%–%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం–చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

# దైవనామ స్మరణతో మారుమోగాల్సిన చోట.. హాహాకారాలు-ఆర్తనాదాలు మిన్నంటితే..!



దేవుడిని నమ్మడం, నమ్మిన దేవుడిని ఆరాధించడం సహజం..! ఆవిధంగా భక్తులు గుళ్లుగోపురాలకు పోటెత్తిన సందర్భాలు ట్రాజెడీలుగా ముగియడమే అత్యంత విషాదం. దైవనామ స్మరణతో మారుమోగాల్సిన చోట హాహాకారాలు–ఆర్తనాదాలు మిన్నంటితే అంతకంటే శోకం ఇంకేముంటుంది? మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మికపరమైన సమ్మేళనాలు వికటించి, తొక్కిసలాటకు దారితియ్యడం, వందలమంది మృత్యువాతన పడ్డం.. ఇదొక నిరంతర తంతులా మారుతోందా? ఇదే ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ పొలిటికల్ ర్యాలీ 40 మందిని మింగేసింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో క్రికెటర్ల జైత్రయాత్ర వికటించి 11 మందిని పొట్టనపెట్టుకుంది. ఇంతకుమించిన ఘోరాల్ని కూడా చూసింది ఈ ఏడాది. శ్రీకాకుళం కాశీబుగ్గ నుంచి ప్రయాగ్‌రాజ్ కుంభమేళా దాకా.. ఈ ఏడాది ఆధ్యాత్మిక క్షేత్రాల్లో జరిగిన విషాదాల్ని ఒక్కసారి గుర్తుచేసుకుందాం!

జనవరి 29, 2025 %–% ప్రయాగ్‌రాజ్‌ః

మహాకుంభమేలాలో మౌని అమావాస్య రోజు అమృత స్నానం చేస్తే పుణ్యం కలుగుతుందన్న ఆశతో భక్తులు ఎగబడ్డారు. అయితే జనం పెరిగి, తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

ఫిబ్రవరి 16, 2025 %–% న్యూఢిల్లీః

మహాకుంభమేళా సీజన్‌లోనే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో మరో దుర్ఘటన. ప్రయాగ్‌రాజ్ వెళ్లే రైలు కోసం వేచిచూస్తూ బ్రిడ్జి మీద నుంచి కిందపడి ఐదుగురు చిన్నారులు సహా 18 మంది చనిపోయారు.

జనవరి 8, 2025 %–% తిరుపతిః

తిరుమల శ్రీవారి వైకుంఠద్వార దర్శనం కోసం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటకు ఆరుగురు భక్తులు చనిపోయారు. 48 మంది గాయపడ్డారు. టోకెన్ల జారీ కేంద్రాల దగ్గర నిర్వహణ లోపమే కారణమని తేలింది.

ఏప్రిల్ 30, 2025– సింహాచలంః

అప్పన్న చందనోత్సవానికి భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. భారీ వర్షం కారణంగా గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోయారు.

కాశీబుగ్గలో విషాదంః

ఇదిగో ఇప్పుడు మళ్లీ అదే ఆంధ్రప్రదేశ్‌లో సిక్కోలు జిల్లా కాశీబుగ్గలో కార్తీక శనివారాన ఏకాదశి సెంటిమెంట్‌తో మరో విషాదం%ౌ% తొమ్మిదిమందిని మింగేసింది.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో– %చీజ=దీ% లెక్క ప్రకారం గత పాతికేళ్లలో తొక్కిసలాటల్లో మూడువేల మంది చనిపోయారు. భారత్ దేశంలో అయితే 79 శాతం తొక్కిసలాటలు మత కార్యక్రమాలు, యాత్రా స్థలాల్లోనే సంభవిస్తున్నట్టు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ రిపోర్ట్ లెక్క తేల్చింది.

తొక్కిసలాట ఘటనలుః

1954 ఫిబ్రవరి 3న ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో తొక్కిసలాటకు 800 మంది చనిపోయారు.

1999 జనవరి 14, శబరిమలైలో మకరజ్యోతి దర్శనానికి వెళ్లి పంబానది బేస్‌క్యాంపు దగ్గర తొక్కిసలాట జరిగి.. 53 మంది భక్తులు మృత్యువాతన పడ్డారు.

అంతకుముందు 2011లో కేరళలోని ఇడుక్కిలో 104 మంది అయ్యప్ప భక్తులు మృతిచెందారు.

2008 సెప్టెంబర్ 30న జోధ్‌పూర్ చాముండీదేవి ఆలయంలో 25 వేల మంది భక్తులు ఒకేసారి రావడంతో.. తొక్కిసలాట జరిగి 224 మంది మరణించారు.

మహారాష్ట్ర మాంధర్‌దేవి ఆలయంలో 340 మంది, హిమాచల్‌ప్రదేశ్‌లో నైనాదేవి ఆలయంలో 162 మంది, మధ్యప్రదేశ్ రత్నగఢ్ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వికటించి 115 మంది, అమృత్‌సర్‌లో రావణ దహనం సందర్భంగా బాణాసంచా పేలుళ్లు అదుపుతప్పి 61 మంది చనిపోయారు.

వీటన్నిటికంటే ఘోరం ఏంటంటే, యూపీలోని భోలేబాబా పాదధూళి కోసం ఎగబడి, 125 నిండుప్రాణాలు పోయాయి. పెచ్చుమీరిన వ్యక్తిపూజకు నిలువెత్తు నిదర్శనం ఇది.

2015 జూలై 14న రాజమండ్రిలో గోదావరి పుష్కరాల సందర్భంగా జరిగిన విషాదం ఇంకా మన కళ్ల ముందు మెదులుతూనే ఉంది. రద్దీ పెరిగి తొక్కిసలాట జరిగి.. 27 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటన ఏదైనా తీవ్రత ఎంతదైనా ప్రధాన కారణం మాత్రం ఒక్కటే క్రౌడ్‌మేనేజ్‌మెంట్ తెలీకపోవడం. ఒక దుర్ఘటన జరిగితే దాన్నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోవడం. అదే నిర్లక్ష్యం మళ్లీమళ్లీ రిపీట్ కావడం. ఫలితం%ౌ% ముక్తిమార్గం మృత్యుమార్గంగా మారడం.. తీర్థయాత్రలు విషాదయాత్రలుగా మారడం.

# భారత్ కు గుడ్ న్యూస్ చెప్పిన పాకిస్థాన్..



సిక్కుల ప్రథమ గురువు, సిక్కు మత స్థాపకుడు గురు నానక్.. పాకిస్థాన్ లోని నాన్ కానా సాహిబ్ అనే ప్రాంతంలో జన్మించారు. ఆయన 1469 ఏప్రిల్ 15న రాయ్ భోయ్ డి తల్వండి అనే గ్రామంలో జన్మించారు. ఈ ప్రాంతం ప్రస్తుతం పాకిస్థాన్ లోని షేఖుపురా జిల్లాలో ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సిక్కు మతాన్ని ఆచరించేవాళ్లు 2.6 కోట్ల మంది ఉన్నట్లు సమాచారం. అయితే సిక్కుల పవిత్ర స్థలం నాన్ ఖానా సాహిబ్ కు ఏటా భారత్ నుంచి పాకిస్థాన్ కు లక్షలాది మంది భక్తులు తరలి వెళ్లి గురునానక్ పుట్టిన రోజునాడు ఆయన పుట్టిన ప్రదేశాన్ని దర్శించుకుంటారు. అయితే ఈ ఏడాది పవల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో పాకిస్థాన్– భారత్ మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. దీంతో ఈ ఏడాది సిక్కు మతస్థుల్లో ఆందోళన నెలకొంది. నాన్ ఖానా సాహిబ్ కు తమను అనుమతిస్తారా..? లేదా..? అన్న సందేహం వారిలో నెలకొంది. అయితే తాజాగా పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ కు దాదాపు 2 వేల మందికి పైగా సిక్కు మతస్థులకు పాకిస్థాన్ లోని నాన్ ఖానా సాహిబ్ కు వెళ్లేందుకు వీసాలు జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురునానక్ బర్త్ డే సెలబ్రేషన్స్ నవంబర్ 4 నుంచి 13 వరకు జరగనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి.. ఆ తర్వాత ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇరు దేశాల మధ్య ప్రయాణం ప్రారంభం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. పాకిస్థాన్– భారత్ మధ్య సత్సంబంధాలకు ఇదో గుడ్ విల్ గా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ మేరకు వీసాలను జారీ చేసినట్లు ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషనర్ స్పష్టం చేశారు. నవంబర్ 4 నుంచి 13 తేదీ వరకు జరగనున్న గురుపుర్బ్ ఉత్సవాల్లో భక్తులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. భారత్– పాకిస్థాన్ సరిహద్దుకు 85 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పవిత్ర స్థలానికి ఇరు దేశాల నుంచి వేల మంది భక్తులు రానున్నట్లు అంచనా వేశారు. ఈ యాత్రను శిరోమణి గురుద్వారా పర్బందక్ కమిటీ , భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా పర్యవేక్షించనున్నాయి.

# ఏపీలో 200కోట్ల షిప్ యార్డ్.. కాకినాడకు కొత్త కళ!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకున్న ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అనేక కంపెనీలకు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానం పలకింది. ఇక ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ తీరాన్ని షిప్ బిల్డింగ్ కేంద్రంగా మార్చే లక్ష్యంతో సాన్ మారిటైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 200 కోట్ల రూపాయల పెట్టుబడులను పెట్టి షిప్ యార్డ్ ను ఏర్పాటు చేయనుంది.

### ఏపీలో షిప్ యార్డ్ కు సాన్ మారిటైమ్ ఒప్పందం

దీనికోసం ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇటీవల ముంబైలో జరిగిన ఇండియా మారిటైమ్ వీక్ 2025 సందర్భంగా ఈ ఒప్పంద పత్రాలపైన సంతకాలు కూడా చేశారు. కేంద్ర మత్రి సర్బానంద సోనోవాల్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం లో సాన్ మారిటైమ్ తరుపున డైరెక్టర్ షేక్ అహ్మద్ అలీషా, మంత్రిత్వ శాఖ తరపున షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథం సంతకాలు కూడా చేశారు.

### 2026 – 27 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించనున్న ప్రాజెక్ట్

ఈ ప్రాజెక్టును 2026 – 27 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ షిప్ యార్డ్ షిప్ నిర్మాణం, రిపేర్, నిర్వాహణ పనులకు అనుకూలంగా రూపొందించబడుతుంది. ఈ షిప్ యార్డ్ లో స్లిప్ వేలు, క్రాలర్ క్రేన్లు, ఫ్యాబ్రికేషన్ షెడ్లు వంటి ఆధ్యాత్మిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా కనీసం వంద మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

### ఏపీలో షిప్ యార్డ్ కోసం కేంద్రం సహాయం

ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం కూడా అవసరమైన సబ్సిడీలను, సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. షిప్ బిల్డింగ్ మెరైన్ సేవల రంగంలో అనుభవం ఉన్న ఈ కంపెనీ 2047 నాటికి భారత్ పోర్టు సామర్థ్యాన్ని మరింత పెంచేలా పనిచేయనుంది. ఈ ప్రాజెక్టు కాకినాడ డీప్ సి పోర్టును బలోపేతం చేయడం మాత్రమే కాకుండా, స్థానికంగా పోర్టు ఆధారిత పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, గ్రీన్ షిప్పింగ్ అవకాశాలను కూడా కల్పిస్తుంది.

### కాకినాడ తూర్పు తీరం షిప్ బిల్డింగ్ హబ్ గా మారుతుందన్న కేంద్రమంత్రి

అయితే ఈ పోర్టు పర్యావరణ అనుమతులు, నైపుణ్య కార్మికుల కొరత, దీర్ఘకాలిక భూమి లీజులు వంటి సవాళ్లను ఈ ప్రాజెక్టు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఈ ఒప్పందం సందర్భంగా కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ భారత మారిటైమ్ రంగంలో ప్రపంచ నమ్మకం పెరుగుతుందన్నారు. సాన్ మారిటైమ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే కాకినాడ తూర్పు తీరం షిప్ బిల్డింగ్ హబ్ గా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వేటపాలెం సారస్వత నికేతనం గ్రంథాలయం నీ సందర్శించిన చీరాల శాసనసభ్యులు



మహి న్యూస్ చీరాల డిసెంబర్ 15 :వేటపాలెం సారస్వత నికేతనం గ్రంథాలయం నీ సందర్శించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఇది 1918లో స్థాపించబడి, తెలుగు, సంస్కృతం, హిందీ భాషల్లో తాళపత్ర గ్రంథాలు, అరుదైన పుస్తకాలతో కూడిన అద్భుతమైన సేకరణను కలిగి ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్లోనే ఒక ప్రత్యేకమైన గ్రంథాలయం మరియు దేశానికి ఎంతో విలువైనది. భారతదేశంలోని పురాతన గ్రంథాలయాలలో ఒకటి. 90,000 పైగా వాల్యూమ్‌లు, ముఖ్యంగా తాళపత్ర గ్రంథాలు, అరుదైన వ్రాతప్రతులు, పుస్తకాల సేకరణ ఉంది.మహాత్మా గాంధీ ఈ గ్రంథాలయాన్ని సందర్శించి, శంకుస్థాపన చేశారు (1929లో). తెలుగు భాషా సంస్కృతులకు ఎంతో సేవ చేసింది, అరుదైన గ్రంథాలను భద్రపరచడంలో ప్రథమ స్థానంలో ఉంది. సారాంశంలో, వేటపాలెం గ్రంథాలయం అంటే సారస్వత నికేతనం, ఇది అరుదైన, చారిత్రక గ్రంథాలతో ఆంధ్రప్రదేశ్ సాహిత్యానికి ఒక అమూల్యమైన నిధి.



## ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**– రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల, మహి న్యూస్, డిసెంబర్ 15 : తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ సంకల్పంతో సుదీర్ఘ పోరాటం చేసిన మహానుభావుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్ వద్ద నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. స్వార్థం లేని సేవాభావంతో, దేశభక్తితో ఆయన చేసిన త్యాగం నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. పొట్టి శ్రీరాములు గారు కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతో నాంది పలికారని మంత్రి పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి ఆయనేనని గుర్తు చేశారు. శ్రీరాములు గారి దీక్ష, త్యాగాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని మంత్రి వివరించారు. ఈ చారిత్రక సంఘటన దేశవ్యాప్తంగా ఇతర భాషా సమూహాలకు కూడా స్ఫూర్తినిచ్చి, రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందన్నారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పొట్టి శ్రీరాములు గారు చేసిన మహోన్నత త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అహింస, సేవ, సత్యం, సామాజిక న్యాయం వంటి విలువలతో ఆమరణ నిరాహార దీక్ష చేసి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారని అన్నారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగం ఫలితంగానే 1953 సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అన్వయించుకుని, ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో పొట్టి శ్రీరాములు గారి త్యాగం సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సమష్టిగా రాష్ట్ర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, తాసిల్దార్ శ్రీవాణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.


## ఇంకొల్లులో శక్తి అవేర్నెస్ ప్రోగ్రాం



ఇంకొల్లు, మహి న్యూస్, డిసెంబర్ 15 : బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనల మేరకు శక్తి టీం కానిస్టేబుల్స్ శక్తి టీం చీరాల సబ్ డివిజన్. అంబేద్కర్ నగర్ ఇంకొల్లు స్కూల్లో సునీత ధనలక్ష్మి ఇంకొల్లు మండలం నందు పిల్లలు, బాలికలు, యువత భద్రతను పెంపొందించేందుకు శక్తి యాప్ వినియోగంపై, మాదకద్రవ్యాల ప్రమాదాలపై, అలాగే పోక్స్ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డివిజన్ శక్తి టీం పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి. అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల్లో, వేధింపుల్లో, అత్యవసర పరిస్థితుల్లో, వెంటనే సహాయం కోసం శక్తి యాప్ ఎంత ఉపయోగకరమో విద్యార్థులకు వివరించారు. అలాగే పోలీసు అధికారులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను చైతన్య పరిచారు. నేటి యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు నాశనం చేస్తుందని చెప్పారు. అంబేద్కర్ నగర్ ఇంకొల్లు స్కూల్ లో డ్రగ్స్ పై అవేర్నెస్ ప్రోగ్రాం లో విద్యార్థులు మాస్టర్, టీచర్స్ పాల్గొన్నారు.

## త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు, ఆదర్శాలు తరతరాలకు మార్గదర్శకం

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, మహి న్యూస్, డిసెంబరు 15:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పుష్పమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం శ్రీ పొట్టి శ్రీరాములు గారు చూపిన అచంచల దీక్ష, స్వార్థరహిత త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితమైందని, ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని మహనీయుడని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ పొట్టి శ్రీరాములు గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

వైయస్సార్ కడప జిల్లా , మహి న్యూస్ డిసెంబర్ 15: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల



పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే



వెళ్లాలనిఅర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా



పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

1) బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామానికి చెందిన పి.వైమన్ హరిజనల కొరకు స్మశాన వాటికకు స్థలమును కేటాయించుటకు పరిష్కారం చేయవలసిందిగా కోరుతూ అర్జీని సమర్పించారు. 2) కడప మండలం నానా పల్లికి చెందిన ఎస్.షమీం భాను ప్రభుత్వం కేటాయించిన స్థలం నందు ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు. 3) పోరుమామిళ్ల మండలం ఎస్.రసుత్ వితంతువు పెన్షన్ కొరకు అర్జీని సమర్పించారు. 4) వేంపల్లి మండలం కు చెందిన కె.నాగయ్య, శ్రీ రామ్ నగర్ నందు త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. 5) రాజపాలెం మండలంకు చెందిన బి.పెద్ద వెంకట రెడ్డి తన భూమిని సర్వే చేసి హద్దులను చూపి స్థలం అప్పగించవలసినదిగా అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ, మెప్మా పి.డి లు. జి.రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్,డిప్యూటీ కలెక్టర్ శిరీష, రంగస్వామి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర అవతరణకు మూలపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

**పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సభలో ఇన్చార్జి డిఆర్వో ఏ. వెంకటేశ్వర్లు.**

వైయస్సార్ కడప జిల్లా, మహి న్యూస్ డిసెంబర్ 15 : ఆంధ్రప్రదేశ్ అవతరణకు మూలపురుషుడైన పొట్టి శ్రీరాములు సేవలు వెలకట్టలేని అని, తెలుగువారి హృదయాల్లో ఆయన అమరాజీవిగా నిలిచారని.. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఏ. వెంకటేశ్వర్లు





కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ లోని ఐపీజీఆర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సభ.. ఇన్చార్జి డిఆర్ఓ ఏ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ డిఆర్ఓఏ వెంకటేశ్వర్లుతో పాటు డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఓబులమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిందన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అనేక జీవిత సమస్యలను ఎదుర్కొన్న పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీజీ



బోధనలతో ఆకర్షితుడై ఉన్నత భావాలను అలవర్చుకుని ఆదర్శ జీవితాన్ని ఏర్పరచుకున్న సుశ్లోకుడు అని కొనియాడారు. డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు పూర్వీకులు నెల్లూరు జిల్లాలోని పడమట పల్లెకు చెందినవారని, ఆయన బంధువుల కుటుంబాలు మద్రాసులో ఉన్నందున ఆయన తల్లితండ్రులు మహాలక్ష్మమ్మ, గురవయ్యలు కూడా మద్రాసులో స్థిరపడ్డారు. పొట్టి శ్రీరాములు మద్రాసులో 1901 మార్చి 16వ తేదీన జన్మించారు. 20 ఏళ్ల వరకు పొట్టి శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసులోనే జరిగిందన్నారు. బొంబాయిలో శానిటరీ ఇంజనీర్ చదువు పూర్తి చేసిన ఆయన..




సత్యం, అహింస, త్యాగం అనే మూడు మహత్ గుణాలు కలసిన త్రివేణి సంగమంగా శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం సాగిందన్నారు. ఆంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం.. అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మ బలిదానం చేసి అమరజీవిగా మారిన ఆయన జీవితం నేటి యుగ తరానికి మార్గదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శివయ్య డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 వ తేదీ నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు..

**ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్తు... విద్యుత్ పొదుపు అందరి బాధ్యత.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

వై యస్ ఆర్ కడప,మహి న్యూస్ డిసెంబర్ 15: ఇంధన పొదుపు తో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యుత్ పొదుపు అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు ఈనెల 14వ తేదీ నుంచి 20 వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలు,కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి విడుదలచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తు ను ఇవ్వవచ్చునని తెలిపారు.ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని అవసరమైన సమయంలోను విద్యుత్ ను ఉపయోగించుకోవడం ద్వార విద్యుత్ ఆదా అవుతుందన్నారు.ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడం జీవితం లో ఒక భాగంగా చేసుకోవడానికి ప్రేరణ ఇస్తుందని తెలిపారు.ఇంధన శక్తిని పొదుపు చేయడానికి, ఇంధన శక్తి తయారు చేసే పరికరాలను ఉపయోగించడం,పునరుద్ధరణ వనరులను ఉపయోగించడం వంటి విధాలుగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర




పోషించాలనితెలియజేశారు.తదుపరి ఇంధన సామర్థ్యం,పరిరక్షణ ప్రాముఖ్యత,విద్యుత్ ఆదా గురించి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసంగాలు,ర్యాలీలు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుటకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు మరియు వర్క్ షాప్, వెబినార్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూతాపం (గ్లోబల్ వర్మింగ్ ) మరియు వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి సాంప్రదాయేతర ఇంధన వనరుల (రిన్యూయబ్ల్ ఎనర్జీ ) వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.భవిష్యత్ భావి తరాల వారికి వెలుగులు అందించడం కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తో విద్యుత్ పొదుపు చేయాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమము లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతన్నకు తోడుగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**బిసి విభాగం,తెలుగుదేశం పార్టీ**

శ్రీకాళహస్తి.మహి న్యూస్ డిసెంబర్ 15: రైతు సంతోషమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ సంతోషంగా తలచిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అన్నదాత కుటుంబాల్లో చిరు నవ్వులు చిందించేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతన్నకు తోడుగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం నాయకులు కొనియాడారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నూతనంగా పదవీ ప్రమాణం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రంగినేని చెంచయ్య నాయుడును సోమవారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో బిసిల ఆరాధ్య దైవం పూలే దంపతుల చిత్రపటాన్ని అందించి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. మధ్యవర్తుల దోపిడీ నుండి రైతులను కాపాడి, తమ ఉత్పత్తులకు సరైన ధర వచ్చేలా చూడటం, మార్కెట్ యార్డులలో (మండిస్) బహిరంగ వేలం పాటల ద్వారా ధరలను నిర్ణయించడం వంటి రైతు అనుకూల విధానాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ధరల పోకడలు,మార్కెట్ పరిస్థితులపై రైతులకు సమాచారం అందించడం, %వ-చీూవీ% వంటి వేదికలతో అనుసంధానం చేయడానికి కృషి చేయాలని కోరారు. రైతుల పంట ఉత్పత్తుల నాణ్యతను కాపాడటానికి నిల్వ, గిడ్డంగుల సేవలను సులభతరం చేయటానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం మార్కెట్ యార్డులు, గిడ్డంగులు, నిల్వ సౌకర్యాలు, నాణ్యత పరీక్షా




కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని చెంచయ్య నాయుడును కోరారు. రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చే విధంగా రెండు విడతల్లో రూ.14,000 రైతుల ఖాతా లోకి కూటమి ప్రభుత్వం వేసిందని తెలిపారు. "పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం" కింద మొదటి విడతలో భాగంగా రూ.3,174 కోట్లు,రెండో విడతలో భాగంగా రూ.3,135 కోట్లు మొత్తంగా రూ.6,310 కోట్లు అన్నదాతల ఖాతాల్లో జమ చేసి కష్టకాలంలో అన్నదాతల కుటుంబాలకు అండగా ఉంటూ నిత్యం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని కొనియాడారు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర గణాంకాల ప్రకారం... ఉద్యాన రంగంలో 193 లక్షల టన్నుల పండ్ల ఉత్పత్తి చేస్తూ దేశంలో మొదటి స్థానం దక్కించుకున్న ఏపీ... 51.58 లక్షల టన్నుల చేపల ఉత్పత్తితో ఆక్వా రంగంలోనూ మొదటి స్థానంలో నిలిచింది. ఆయా రంగాలకు చంద్రబాబు గారి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి,బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి,సయ్యద్ చాంద్ బాషా,భాస్కర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com తెలుగు దినపత్రిక

# ఈ నెల 21న పోలియో ఆదివారం

### ప్రతిసారి రెండు చుక్కలు - పోలియోపై నిరంతర విజయం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా




నంద్యాల, మహి న్యూస్, డిసెంబర్ 15 :- జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వాక్సిన్ వేయించి, పోలియో వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించాల్సిన బాధ్యతను అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో పల్స్ పోలియో కార్యక్రమం సన్నాహకాలపై జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు మొత్తం 2,38,404 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 1,318 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు 5,272 మంది సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఈ నెల 21న ఆదివారం రోజున బూత్ స్థాయిలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, అనంతరం 22, 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సంత మార్కెట్లు వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్సిట్ పాయింట్లు (బూత్‌లు) ఏర్పాటు చేసి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటుక బట్టీలు, పరిశ్రమలు, వ్యవసాయ కూలీల పిల్లల కోసం మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేసి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పోలియో చుక్కలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సి. సుదర్శన్ బాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఓ. లలిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసన్న లక్ష్మి, డాక్టర్ శ్రీజ, డాక్టర్ శ్రీనివాసులు, అలాగే ఐసిడిఎస్, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రవాణా తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్ కు 267 మంది అర్జీదారులు



నంద్యాల, మహి న్యూస్, డిసెంబర్ 15 :- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి, సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రీ-ఓపెన్ అయిన 525 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులను ఆదేశించారు. ఇంకా చూసుకోని 76 దరఖాస్తులు ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు స్వీకరించిన 47,805 దరఖాస్తులలో 41,422 దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న దరఖాస్తులతో పాటు వీఐపీ గ్రీవెన్స్‌లను కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. అకౌంట్స్ స్పేస్‌కు సంబంధించి ఇప్పటివరకు 7 లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయగా, ఇంకా రెండు లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాల్సి ఉందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, డ్రోన్ ద్వారా సర్వే చేసిన వ్యవధిని తప్పనిసరిగా డ్రోన్ మార్ట్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

ప్యాపిలి మండలం, ఉటకొండ గ్రామానికి చెందిన గోరంట్ల కిరణ్‌కు సర్వే నెం. 237లో మొత్తం 3.15 ఎకరాల భూమి ఉండగా, ఆన్లైన్‌లో కేవలం 2.46 ఎకరాల భూమి మాత్రమే నమోదు అయిందని, మిగిలిన 0.69 ఎకరాల భూమిని కూడా ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు గ్రామ రైతులు అర్జీ సమర్పించారు. ఉయ్యాలవాడ మండలం, బోడెమ్మనూరు గ్రామానికి చెందిన జల్లిగాల్ల నాగేశ్వరమ్మ తన భర్త మరణించి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. గోస్పాడు మండలం, యాళ్లూరు గ్రామానికి చెందిన ఎన్. సుధాకర్ రెడ్డికి సర్వే నెం. 316/ఎలో 4 సెంట్ల భూమి ఉండగా, రీ సర్వే సమయంలో 3.80 సెంట్లు మాత్రమే నమోదు అయిందని, మిగిలిన 0.20 సెంట్ల భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 267 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల, మహి న్యూస్, డిసెంబర్ 15 : నంద్యాల.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరపున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి



నంద్యాల, మహి న్యూస్, డిసెంబరు 15 :- ఇంధనాన్ని పొదుపు చేస్తూ భావితరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించాలనే ఉద్దేశంతో 2001వ సంవత్సరంలో ఇంధన పొదుపు చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి సహజ వనరులు మన నిత్య జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తూ ప్రత్యామ్నాయ వనరులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. గృహోపకరణాల విషయంలో ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలు వినియోగిస్తే విద్యుత్ బిల్లులో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందని తెలిపారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడి లైట్లు ఉపయోగించడం ద్వారా సుమారు 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేయవచ్చన్నారు. అవసరం లేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు, టీవీలు ఆన్‌లో ఉంచకూడదని, ముఖ్యంగా ఎసీలను 24 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉపయోగిస్తే సుమారు 6 శాతం విద్యుత్ ఆదా అవుతుందని వివరించారు. ఇళ్లకు లేత రంగులు వేయడం వల్ల తక్కువ విద్యుత్ వినియోగంతోనే ఇల్లు ప్రకాశవంతంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రిఫ్రిజిరేటర్లలోని రబ్బర్ సీల్ పాడైతే వెంటనే మార్చుకోవడం ద్వారా విద్యుత్ వృథా తగ్గుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నీరు, గ్యాస్, ఇతర సహజ వనరులను వృథా చేయవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్బన్ డయాక్సైడ్, గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల వల్ల కాలుష్యం అధికమై ప్రపంచంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రిఫ్రిజిరేటర్లను వేడి వనరుల దగ్గర గానీ, గోడకు చాలా దగ్గరగా గానీ ఉంచవద్దని, వేడి పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచకూడదన్నారు. అవసరం లేకుండా ఎసీలను ఆన్‌లో ఉంచడం నివారించాలని సూచించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు నియంత్రణ ప్రతిజ్ఞను అధికారులతో కలెక్టర్ చేయించారు.

# ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్



నంద్యాల, మహి న్యూస్, డిసెంబర్ 15 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ గారిని నంద్యాల పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళామండలి (ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన కమిటీ) సభ్యులు పాలగిరి శివరామిరెడ్డి , సూర్య బాబు, మధుసూదన్, జిల్లాల శ్రీరాములు మర్యాదపూర్వకంగా వారి నంద్యాల క్యాంపు కార్యాలయం నందు కలిసి ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కళామండలి సంఘం నంద్యాల వారి ఆధ్వర్యంలో 16-12-2025, మంగళవారం రాత్రి 9:00 గంటలకు నంద్యాల విక్టోరియా రీడింగ్ రూమ్ నందు నిర్వహించనున్న పౌరాణిక నాటక ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి ఫరూక్ ఆవిష్కరించారు.

# విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావం తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరం




నంద్యాల, మహి న్యూస్, డిసెంబరు 15 :- విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావాన్ని తగ్గించి, మానసిక ఒత్తిడిని జయించేలా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఆత్మహత్యల నివారణకు సంబంధించి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసీ) ఏర్పాటు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, ఆత్మహత్యలను నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి స్థాయిని అంచనా వేయడంతో పాటు, అవసరమైన సమయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు అందించాల్సిన మద్దతు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అదే విధంగా క్యాంపస్‌లలో ర్యాగింగ్ వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు మరియు సహపాఠ్య కార్యకలాపాల వైపు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి పెట్టకుండా, వారికి నచ్చిన రంగాల్లో ప్రతిభ కనబర్చేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులను పోల్చడం లేదా గ్రేడింగ్ చేయడం కాకుండా, అందరినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పీఎస్సీ - కెవిఎస్సీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. శశికళ, అదనపు ప్రభుత్వ న్యాయవాది ఏ. వెంకటేశ్వర్లు, డీవిఈఓ శంకర్ నాయక్, బాలల సంరక్షణ అధికారి డి. స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, డిసెంబర్ 15:- జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకంలో పొదుపుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ఇంధన పరిరక్షణ మరియు సంరక్షణ" కి సంబంధించిన వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు..రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు..పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు.. మహిళా సంఘాలు,ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు. వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.. అనంతరం ఇంధన పరిరక్షణ మరియు సంరక్షణ పై కలెక్టర్ జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఏపీఎస్పీడిసిఎల్ డీఈ,ఏఈ లు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన

### అమరజీవి పొట్టి శ్రీరాములు

కర్నూలు, మహి న్యూస్, డిసెంబర్ 15:- ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని వారి త్యాగం మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ తెలిపారు.. సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పూల బజార్ లో వారి విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ గారు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు... పొట్టి శ్రీరాములు గారి జయంతి, వర్ధంతిని అధికారంగా జరుపుకోవాలని ప్రకటించింది కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు విగ్రహం స్థాపన కొరకు అమరావతి లో 6.8 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు.. అందులో భాగంగానే అభివృద్ధి పనులకు గాను టీజీవీ సంస్థ నుండి కోటి రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు.. నగరంలో ఉన్న పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఇప్పటినుండి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా పూల బజార్ లోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలన్నారు... ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని పేర్కొన్నారు.. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు గారు ప్రాణత్యాగం చేశారన్నారు.. ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ, రాష్ట్రాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, బీసీ సంక్షేమ అధికారి ప్రసున్న తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో మెగా జాబ్ మేళా

కర్నూలు, మహి న్యూస్, డిసెంబర్ 15 : డిసెంబర్ 17వ తేదీన వెల్దుర్తి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను జిల్లా యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి గారు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 17వ తేదీన ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన 14 ప్రైవేటు కంపెనీలు పాల్గొని సుమారు 500 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువతీ-యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన వారు తమ అర్హతకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యోగ మేళాలో పాల్గొనే అభ్యర్థులు ముందుగా Naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారిణి దీప్తి మాట్లాడుతూ... జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే 96033 03354, 79812 22035 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి



కర్నూలు, మహి న్యూస్, డిసెంబర్ 15 : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. జిల్లా లో ఉన్న అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్ లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్ లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు..పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ... జిల్లాలో 1978 మందికి శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి. విజయ, సి.డి.పి.ఓ. అనురాధ , రాజేశ్వరి , సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com